Whatsapp No: 9440662699 www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 2 సంచిక 47, పేజీలు 8 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 14- ఆదివారం 20, ఆగస్టు-2017





# రోడ్లపై హ్యాపీ సండేలా ?

పిచ్చికుదిరింది తలకు రోకలి చుట్టండి అన్నాడట వెనకటికి ఒకరు..అలాగే ఉంది ప్రస్తుత ప్రభుత్వ పరిస్థితి కూడా.. నెల్లో రెండు రోజులు అంటే మొదటి కడపటి ఆదివారాలు పిల్లలు ఆడితే ఒలంపిక్స్ మెడల్స్ వస్తాయా ? అదీ రోడ్డు ట్రాఫిక్ మళ్లించి.. సమయంలో వేరే ఊళ్ల నుండి బస్టాండుకో, రైల్వేస్టేషన్‌కో చేరుకొని బందరురోడ్డులోని నిర్ణీత సమయంలో ఇంటికి చేరాలనుకునేవారికి ఏ బస్సు ఎటు వెళుతుందో తెలియక నానా అగచాట్లు పడవలసిందేనా..ఇప్పటికే ప్రతిరోజు ఆఫీసు వేళల్లో నగరవాసులంతా నానా అగచాట్లుపడుతుంటే ఆదివారం ఉదయం నుంచే ట్రాఫిక్ తిప్పలు తప్పవంటూ హ్యాపీ సండేలా కార్యక్రమాలు ఒకటి.. స్వరాజ్య మైదానాన్ని ప్రభుత్వం చైనా సంస్థలకు అప్పగించి రోడ్లమీద గెంతులకు ప్రోత్సాహాలు, ప్రాధాన్యతలు ఇస్తుంటే ఒక్కరు కూడా నోరు మెదపని పరిస్థితి.. సినిమాల్లో, టీవీల్లో వేస్తున్న గెంతులతోనే తలనొప్పి వచ్చి చస్తుంటే ఇప్పుడది రోడ్లపైకి కూడా తెప్పించారు.సినిమాల్లో, టీవీల్లో వేస్తున్న గెంతులతోనే తలనొప్పి వచ్చి చస్తుంటే ఇప్పుడది రోడ్లపైకి కూడా తెప్పించారు ఘనత వహించిన ప్రభుత్వం, పోలీసులు,

- మిగతా 2 లో

# ఉపరాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం



**న్యూఢిల్లీ :** భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. వెంకయ్య చేత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్, బీజేపీ సీనియర్ నేత ఎల్ కే అద్వానీ, కేంద్ర మంత్రులు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఆయా రాష్ట్రాల సీఎంలు, పలువురు నేతలతో పాటు వెంకయ్య కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అంతకుముందు రాజ్‌ఘాట్ వద్ద మహాత్మాగాంధీ, పటేల్ చౌక్ వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్, డీడీయూ పార్క్ వద్ద దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహానికి వెంకయ్య నివాళులర్పించారు. అనంతరం అటు నుంచి రాష్ట్రపతి భవన్ చేరుకున్న వెంకయ్య.. ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు.

# చినుకు రాలక.. రైతు దిగాలు..

## బీళ్లుగా మారిన పొలాలు



**రా.వా.డెస్క్ :** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగు ముందుకు వెళ్లడంలేదు. ఆగస్టు రెండోవారం నడుస్తున్నప్పటికీ రైతులునాట్లు వేసే పరిస్థితిలేదు. ఒకవైపు ప్రాజెక్టులలో సరిపడే నీటి నిల్వలులేవు మరొకవైపు వర్షాలు జాడలేదు. దీంతో పంటపొలాలు బీడు భూములుగా దర్శనమిస్తున్నాయి.

రాష్ట్రంలో 13 జిల్లాలు ఉండగా దీనిలో మెజార్టీ జిల్లాల్లో ఖరీఫ్ పంటలు సాగు చేసే స్థితిలో రైతన్న లేదు.ఖరీఫ్ సాగు లక్ష్యం 42 లక్షల హెక్టార్లుకాగా ఇప్పటివరకు కేవలం 17.54లక్షల హెక్టార్లులో మాత్రమే సాగు చేశారు.అంటే కేవలం 43శాతం మాత్రమే సాగు చేశారు.అంటే కేవలం 43శాతం మాత్రమే సాగు చేయగలిగారు. ప్రధానంగా ప్రకాశం, కడప, అనంతపురం, గుంటూరు, విశాఖపట్నం,విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు వెనకబడ్డాయి.ఇప్పటివరకు ప్రకాశం జిల్లాలో 18శాతం, అనంతపురం 24శాతం,కడప 25శాతం,విజయనగరం 28శాతం, విశాఖపట్నం 34శాతం,గుంటూరు 35శాతం, శ్రీకాకుళం జిల్లాలో 39శాతం,నెల్లూరు జిల్లాలో 40 మాత్రమే సాగు చేశారు.ఈ సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడం వలన ఈ జిల్లాలు సాగులో పూర్తిగా అథమస్థితిలో ఉన్నాయి.పైగా కర్ణాటక,తెలంగాణ మహారాష్ట్రాలలో కూడా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వలన నాగార్జునసాగర్,పులిచింతల,తగిన స్థాయిలో నీటి నిల్వలు లేవు.పెన్నానదిలో కూడా తగినస్థాయిలో నీరు అందుబాటులో లేకపోవడం వలన నెల్లూరు జిల్లాలో సాగు పనులు నత్తనడకన సాగుతున్నాయి.దీంతో రైతులు పూర్తిగా దిగాలుగా ఉన్నారు,ఖరీఫ్ సీజన్‌లో సాగుశాతాన్ని వందశాతాన్ని చేరకునే అవకాశాలు కనిపించడంలేదు.దీంతో గత మూడేళ్ల తరహాలో

- మిగతా 2 లో









# ప్రమాదకర వ్యాధులు



Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI
B.A.M.S
CHINTALURU AYURVEDA PHARMACY
9032990138/ 9393990138
email:
dr.d.vishwanath@gmail.com

పార్టు 9



**ఎయిడ్స్ :** ఈరోజుల్లో హ్యూమన్ ఇమ్యునో డెఫిషియనీ పేరు విననివారు, దీని గురించి తెలియనివారు ఎవరూ వుండరు. సంక్షిప్తంగా ఈ వైరస్‌కి హెచ్.ఐ.వి. అని అంటారు. ఇది ఎక్కువగా స్వలింగ సంపర్కులలో వుంటుంది. వ్యభిచారం, రక్తమార్పిడి ద్వారా కూడా సోకుతుంది. ఒక రకం వైరస్‌ను "ఎమ్- ట్రాఫిక్ వైరస్" అంటారు. ఇది మైక్రోఫేజస్ కణాల మీద ఈ వైరస్ తన ప్రతాపం చూపిస్తుంది. ఇక రెండో రకం వైరస్‌ను "టి- ట్రాఫిక్ వైరస్" అంటారు. ఇది టి సెల్స్‌ను బాగా దెబ్బతీస్తుంది.

**వ్యాధి లక్షణాలు :** రాత్రి సమయంలో ఎక్కువగా చెమటలు పట్టి ఊపిరాడకుండా దుగ్గు రావటం. ఆకలి లేకపోవటం, అలసిపోవటం. గొంతులో తెల్ల మచ్చలు. పుండ్లు, ఫంగల్ ఇన్‌ఫెక్షన్ తగ్గకుండా వుండటం. వళ్ళంతా మచ్చలు రావటం ఇవి వ్యాధి లక్షణాలు. ఇది మందు లేని రోగం (ఇలాటి రోగాల బారిన పడకుండా వుండాలి అంటే మనో నిగ్రహం కోసం ధ్యానం చేయటం చాలా మంచిది. ఇలాంటి విషపు రోగాల బారిన పడకుండా సాయం చేస్తుంది).

**పైల్స్ (మూలవ్యాధి) :** ఇది ఈ రోజుల్లో ప్రజల్ని ఎక్కువగా బాధిస్తోంది. దీనికి ముఖ్య కారణం కాన్‌స్టిపేషన్ (మలబద్ధకం). దీన్ని పిత్తదోషం అని కూడా అంటారు. సాధారణంగా మల విసర్జన రోజూ ఒకటి, రెండుసార్లు జరుగుతుంది. మానవులకు, మలబద్ధకం ఉన్న వారిలో విరోచనం సాఫీగా అవకుండా ఎంతో ఇబ్బందిపడవలసివస్తుంది. కొంతమందికి మలంతో పాటు జిగురు పడటం. కడుపులో నొప్పి రావటం జరుగుతూ వుంటుంది. ఇది కఫ దోషానికి సంబంధించింది. ఒక్కొక్కసారి మలవిసర్జన చేసేటప్పుడు ఆ ద్వారం చిట్లి రక్తం రావటం కూడా జరుగుతుంది. దీన్ని అర్షస్ అని కూడా అంటారు.

మన జీర్ణాశయం నోటి నుండి ఆరంభమై గుదం వరకూ రకరకాల అవయవాలతో, కొన్ని జీర్ణ రసాయనాలతో, కొన్ని నరాల కదలికతో ఉంటుంది. మనం నోటిద్వారా తీసుకున్న ఆహారం కదిలి అనేక మార్పులకి లోనై మన జవకణాలు తృప్తి చెందటం కోసం రక్తంలో కలియటానికి తగ్గ చిన్న పదార్థంగా మారి చిన్న ప్రేగులద్వారా రక్తంలోకి చేరుతుంది. మిగిలిన పనికిరాని (వ్యర్థ పదార్థములు) పదార్థం పెద్ద ప్రేవుల ద్వారా కదులుతున్నపుడు ఆ ప్రేవు గోడలు దానిలోని నీటిని పీల్చి వేస్తాయి. ఆ మిగిలిన గట్టి పదార్థాన్ని మలం అంటాం. ఆ తరువాత అదే ప్రేగు తన గోడలు కదిల్చి దాన్ని క్రిందకు పంపుతుంది. అప్పుడు మలవిసర్జన జరుగుతుంది. అందుకే మల విసర్జనలో ఏం మార్పులు సంభవించినా కొలినోస్కోపీ, ఎండోస్కోపీ (టెస్ట్‌లు) చేస్తారు.

**దీనికి కారణాలు :** అర్థంపర్థం లేని ఆహారపు అలవాట్లు. టి.వి.లు, ఫోన్‌లు చూస్తూ అవసరానికి మించి తినేయటం. ఆకు కూరలు, పీచు పదార్థాలు తినకపోవటం. ఎక్కువసేపు (తినేసి) కూర్చోవటం. మల, మూత్రాలు బలవంతంగా ఆపుకోవటం, పక్షవాతం, నరాల బలహీనత, కంపవాతం, షుగర్ వ్యాధి, థైరాయిడ్, శరీరంలో కాల్షియమ్ ఎక్కువగా వుండటం. ఇది వున్నవారికి (లక్షణాలు) నాలుక బెరడు కట్టినట్టుగా వుండి, నాలుక తెల్లగా వుంటుంది. కడుపు వుబ్బరం వస్తుంది. గుండెలో మంట, పులి త్రేన్పులు, కీళ్ళ నొప్పులు, తలనొప్పి, కాళ్ళ పీకులు మొదలగు లక్షణాలు కలిగి వుంటారు.

**జాగ్రత్తలు (పాటించవలసినవి) :** మసాలాలు, వేపుళ్ళు, ఊరగాయలు, పిజ్జాలు, బర్గర్లు, ఫాస్ట్ ఫుడ్స్,వేడి చేసే పదార్థాలు మానేయాలి. పండ్ల రసాలు, పీచు పదార్థాలు, మంచి నీరు ఎక్కువగా తీసుకుంటే మంచిది. మజ్జిగ ఎంత ఎక్కువ తాగితే అంత మంచిది (పల్చగా). ఎక్కువ సేపు కూర్చోవటం మంచిది కాదు. నిద్ర చాలా ముఖ్యం.

**షుగర్ (మధుమేహం) :** ఈ షుగర్ వ్యాధినే మధుమేహం అనికూడా అంటారు. రక్తంలో ఉండే చక్కెర శాతం కంట్రోల్‌లో లేకపోతే కాళ్ళ నొప్పులు, ఒళ్ళు నొప్పులు, అరికాళ్ళ మంటలు, అతిగా దాహం వేయటం. ఎక్కువగా మూత్ర విసర్జన జరగటం, ఉబకాయం, సరయిన శారీరక శ్రమ లేకపోవటం, ప్రతి చిన్న విషయానికి ఆందోళన పడటం, అతిగా తినటం, నిద్ర లేకపోవటం, వంశపారంపర్యంగా, కొన్ని అనారోగ్యలకు వాడే మందులవల్ల (పిల్లలు పుట్టటానికి వాడే హార్మోన్లు వల్ల, కార్టిజోన్స్ వల్ల, కొన్ని మందులు (థైరాయిడ్‌కి) దీర్ఘకాలంగా వాడటం వల్ల) ఈ రోగం వస్తుంది. మన శరీరంలోని క్లోమ గ్రంథి సరిగ్గా పనిచేయకపోవటం వల్ల " ఇన్సులిన్" అనే హార్మోను కావలసినంత వుత్పత్తి కాదు. అందువల్ల జీర్ణకోశంలో తయారయిన గ్లూకోజ్ అంతా శరీరంలోని కణజాలానికి చేరక రక్తంలోనే ఉండిపోవటం జరుగుతుంది. అంటే మన శరీరంలో 80 నుంచి 120 మి.గ్రా. దాకా ఉండవలసిన గ్లూకోజు 120 మి. గ్రా. కన్నా ఎక్కువగా వుంటుంది. ఆ తరువాత ఆ గ్లూకోజు రక్తంలో కలిసి మూత్రం ద్వారా బయలకు వస్తుంది. అందువల్ల షుగర్ వ్యాధిగ్రస్తుడికి అతిమూత్రం, అతి దాహ, అతి నీరసం ఎక్కువగా వుంటాయి. మన దేశంలో చాలామంది పెద్దా, చిన్నా తేడా లేకుండా దీని బారిన పడుతున్నారు. ఈ వ్యాధి ఒక్కసారి వచ్చింది అంటే అది తగ్గిపోవటం అనేది జరగదు. మన జాగ్రత్తగా ఆహార నియమాలు పాటిస్తూ వైద్యుని సలహాలు ఎప్పటికప్పుడు తీసుకుంటూ రెండు నెలలకు ఒకసారి రక్తపరీక్షలు చేయించుకోవాలి. దీన్ని కనుక మనం అశ్రద్ధ చేస్తాము అంటే అది మన శరీరంలోకి అన్ని వ్యాధుల్ని ఆహ్వానిస్తుంది. చాలామందికి ఈ వ్యాధి గురించి అవగాహన లేక ఎప్పుడో ఓసారి కనిపించింది. ఇప్పుడేమి లేదు అంటూ వుంటారు. అది వారి అవగాహనా లోపం మాత్రమే.

వీరు తీపి పదార్థములు, క్రొవ్వు పదార్థములు, దుంపలు, జీడిపప్పు, పిస్తా, వేరుశనగ, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీములు, బిస్కెట్స్, పరమాన్నము, నూనె పదార్థములు, నిలన పచ్చళ్ళు తినకూడదు.

వీరు తమ వెంట ఎప్పుడూ ఒక మంచి నీళ్ళ సీసా, గ్లూకోజు, లేదా చాక్లెట్స్ లేదా ఏమయినా తీపి పదార్థాముల వెంట వుంచుకుంటే చాలా మంచిది, ఎందుకంటే ఒక్కొక్కసారి వీరికి సడన్‌గా షుగర్ తగ్గిపోతూ వుంటుంది. అలాటి సందర్భంలో స్పృహ తప్పవచ్చు లేదా కోమాలోకి కూడా వెళ్ళే అవకాశాలు కూడా వున్నాయి. కళ్ళ తిరిగినటున్నా, చెమటలు పోసినా, గొంతు తడారిపోయినా వెంఠనే ఒక చాక్లెట్ కానీ, కొంచెం గ్లూకోజ్ వాటర్ కానీ ఒక స్వీట్ కానీ లేదా రెండు బిస్కెట్స్ కానీ తింటే మళ్ళీ మామూలు స్థాయికి చేరుకుంటారు.

# 'దుల్హాన్ పథకానికి వివరాలు నమోదు చేయండి'



**గుంటూరు :** వివాహం చేసుకునే ముస్లిం యువత దుల్హాన్ పథకంలో సొమ్ములు పొందడానికి వారి సమగ్ర వివరాలనుఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారిణి షేక్ అషిరి పేర్కొన్నారు. గుంటూరులో ఆమె ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివాహం కుదిరిన వెంటనే ఆన్‌లైన్‌లో దుల్హాన్ పథకం కోసం దరఖాస్తు చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు నింపే సమాచారం అంతా తప్పులులేకుండా ఉండాలన్నారు. వివాహం తేదీ, పుట్టినతేదీ వివరాలు, బ్యాంకు సేవింగ్ ఖాతా నెంబర్ వంటివి అన్ని తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. దుల్హాన్ పథకానికి సంబంధించి ఇచ్చే వివాహ ధ్రువపత్రాలను కాజీలు ఇతర నియోజకవర్గాల వారికి ఇవ్వవద్దన్నారు. కాజీలు ఎక్కడైతే ఉన్నారో ఆయా నియోజకవర్గాల వారికి మాత్రమే ధ్రువపత్రాలు ఇవ్వాలన్నారు. ఇతర నియోజకవర్గాలవారికి కూడా ధ్రువపత్రాలు ఇస్తే చర్యలు తీసుకొనే నిమిత్తం ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. కాజీలు వివాహ ధ్రువపత్రాలు ఇవ్వడానికి ఎలాంటి సొమ్ములు డిమాండ్ చేస్తే ముస్లిం యువత తమకు ఫిర్యాదు చేయవచ్చున్నారు. పేదకుటుంబాల్లో ముస్లిం బాలికల వివాహం నిమిత్తం దుల్హాన్ పథకం అమలు చేస్తున్నామన్నారు. తెలుపురేషన్‌కార్డు కల్గిఉండి 18ఏళ్లు వయస్సు నిండిన యువతులు దరఖాస్తు చేసుకుంటే వివాహం నిమిత్తం రూ. 50వేలు ఇస్తున్నామన్నారు. ఈఏడాదిలో ఇప్పటివరకు ఈపథకంలో 593 మందికి రూ. 2.96కోట్లు చెల్లించామన్నారు. ఇంకా ఈ పథకంలో దరఖాస్తు చేసుకున్నవారికి ఆర్థికసాయం ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ఎవరికైతే రేషన్‌కార్డు రద్దు అయ్యిందో వారు సంబందిత తహసీల్దార్ నుంచి రేషన్‌కార్డు రద్దు అయినట్లు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలన్నారు. రాష్ట్రప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు విదేశీ విద్యాపథకం ద్వారా విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఈపథకం ద్వారా ఒక్కో విద్యార్థికి రూ. 10 లక్షల ఉపకారవేతనం ఇస్తుందన్నారు. జూలై ఒకటోతేదీకు 35 సంవత్సరాలు మించని విద్యార్థులు అందరూ ఈపథకానికి అర్హత ఉందన్నారు. విద్యార్థులకు తొలివిడతలో రూ. 5 లక్షలు మొత్తాన్ని ల్యాండింగ్ పర్మిట్, ఐ -94 కార్డు సమర్పించిన తర్వాత చెల్లిస్తారు. ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలు విడుదల తర్వాత రెండో విడత రూ.5 లక్షలు ఇస్తారు. ఈ పథకంలో ఎంపికైన అభ్యర్థులు జాతీయ బ్యాంకుల నుంచి రూ. 5 లక్షల వరకు రుణాలు పొందవచ్చును. అగ్రికల్చర్‌సైన్సు, కంప్యూటర్ సైన్సు, మెడిసిన్, నర్సింగ్, సోషల్ సైన్సెస్, హూమనీటీస్)లతోపాటు ఒక సంవత్సరం కాలపరిమితి కల్గిఉండే పీజీ డిప్లొమో విభాగాల విద్యార్థులు పథకం ద్వారా సాయం పొందవచ్చును. ఒరిజినల్ పాస్‌పోర్టు, కుల, పుట్టినరోజు ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, ఈ - షాప్ ఐడీ సంఖ్య, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ వంటి పత్రాలకు సమర్పించాలన్నారు. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

# అత్యాధునిక హంగులతో డీజీపీ కార్యాలయం

- 16న సీఎం ప్రారంభం
- పది నెలల్లో నిర్మాణం పూర్తి చేయించిన డీజీపీ నండూరి




**రా.వా.మంగళగిరి :** ఒకవైపు కొండలు..పచ్చని వాతావరణం ..మరోవైపు జాతీయ రహదారి... సమీపంలో రాజధాని అమరావతి... అతి సమీపంలో అభివృద్ధి చెందిన విజయవాడ నగరం... వీటి నడుమ అత్యాధునిక హంగులతో పూర్తి భద్రతా ప్రమాణాలతో నవ్యాంధ్రప్రదేశ్ నూతన డీజీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. గుంటూరు నుంచి విజయవాడ వెళ్ళే జాతీయ రహదారిలో మంగళగిరి దాటగానే ఉన్న 6వ ఏపీఎస్పీ బెటాలియన్ ఆవరణలో ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కార్యాలయ భవన నిర్మాణం పూర్తయింది.రూ.40 కోట్లతో సర్వాంగ సుందరంగా నిర్మించిన ఈ కార్యాలయాన్ని ఈనెల 16న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. గతేడాది అక్టోబర్‌లో ఈ కార్యాలయం నిర్మాణానికి హోంమంత్రి చినరాజప్ప భూమిపూజ చేశారు. డీజీపీ ఎన్.సాంబశివరావు నిరంతర పర్యవేక్షణలో ఐదంతస్తుల భారీ భవన నిర్మాణం పది నెలల్లో పూర్తి కావటం విశేషం.1.10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించిన ఈ భవనంలోకి ప్రవేశించగానే కుడివైపు మెట్లు, లిఫ్టు,ఎడమవైపు రిసెప్షన్,వెయిటింగ్ హాల్ ఉంటాయి. ప్రతి ఫ్లోర్‌లోను ఎదురుగా కారిడార్ ఉంటే కుడివైపు అధికారి, ఎడమవైపు సిబ్బంది పనిచేశేలా ఏర్పాట్లు చేశారు. కారిడార్‌లో సీసీ కెమెరాలు,ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లతో పాటు పిల్లర్లు వేసి అద్దాలతో నిర్మించటం ఈ భవనం నిర్మాణ ప్రత్యేకత. అవసరాన్ని బట్టి బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు వాడినా, సిబ్బంది ఇతరత్రా గదులకు రెండు అద్దాలు అమర్చి ఆర్గానిక్ గ్యాస్ నింపారు. భవనం లోపల పనిచేశేవారికి బయట ఎండవేడి తెలియకుండా ప్రశాంత వాతావరణంలో ఉన్నట్లుగా ఉంటుందని పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఇంజనీర్లు చెబుతున్నారు. భవనం లోపల పనిచేశేవారికి బయట ఎండవేడి తెలియకుండా ప్రశాంత వాతావరణంలో ఉన్నట్లుగా ఉంటుందని పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఇంజనీర్లు చెబుతున్నారు. ప్రతి ఫ్లోర్‌లో సమావేశమందిరం, డైనింగ్ హాల్ ఏర్పాటు చేశారు.

**1,2,3 ఫ్లోర్లలో సీబీడీ, రిక్రూట్‌మెంట్ బోర్డ్, ఎల్ అండ్‌ఓ ఏడీజీ కార్యాలయాలు**

గ్రౌండ్ ఫ్లోర్‌ను సీఐడీ విభాగానికి,2,3 అంతస్తుల్లో పోలీస్ లాజిస్టిక్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు, శిక్షణ, లా అండ్ అర్డర్ ఏడీజీ, సాంకేతిక విభాగాల అధిపతులకు కేటాయించారు. అధిపతుల కార్యాలయాలన్నీ అద్దాల గదులుగా తీర్చిదిద్దారు. విభాగాల్లో ఐజీలు, డీఐజీలు, ఇతర అధికారులకు ప్రత్యేక ఛాంబర్‌లను నిర్మించారు. ఐదవ అంతస్తులో డీజీపీ కార్యాలయం, పేషీ కాన్ఫరెన్స్ హాల్, ఎస్పీలతో మాట్లాడేందుకు సాంకేతిక ఏర్పాట్లు ఉంటాయి. సిబ్బంది కార్యాలయంలోకి ప్రవేశించాలంటే వేలిముద్రతోనే తెరుచుకుంటుంది. అధికారుల పేషీ ఉన్నతాధికారితో పాటు ఆయన సీసీకి మాత్రమే బయోమెట్రిక్ లాక్ తెరిచే అవకాశం ఉంటుంది.

## అక్టోబరు 2 వరకు ఎయిర్ పోర్టు పరిధిలో ఆంక్షలు

**రా.వా ప్రతినిధి- విజయవాడ :** పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గన్నవరం ఎయిర్‌పోర్టు ప్రాంతంలో సెక్షన్ 144 విధించి నట్లు సీపీ డి. గౌతంసవాంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎయిర్ పోర్టు పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ఈ నెల 9 నుంచి ఆక్టోబర్ రెండో తేదీ వరకు నిషేదాజ్ఞలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈమేరకు ఎయిర్‌పోర్టుకు 250 మీటర్ల పరిధిలో ఎక్కువ మంది జనంగుమికూడరాదని, కర్రలు, రాళ్లు వంటివి పట్టుకుని తిరగరాదని వివరించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# అజరామరుడు లాల్‌జాన్‌బాషా



మైనార్టీల అభివృద్ధి ,సంక్షేమం కోసం అహరహం కృషి చేసిన వ్యక్తి లాల్‌జాన్‌బాషా. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు హయాం వరకు తెలుగుదేశంపార్టీలో నిబద్ధతతో వ్యవహరించి అంచెలంచెలుగా ఎదిగారు. 2013లో ఆగస్టు 15న జెండా వందనం కోసం గుంటూరు చేరుకునేందుకు కారులో ప్రయాణిస్తూ ప్రమాదంలో మృతి చెందడం దేశంలోని ముస్లిం వర్గానికి తీరని లోటు.

1956 ఆగస్టు 2న మద్యతరగతి కుటుంబంలో పుట్టిన లాల్‌జాన్‌బాషా ఎన్టీఆర్ పట్ల ఆరాధనా భావంతో తెలుగుదేశం పార్టీలో చేరి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆయనకు ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబం అంటే ఆయనకు ఎంతో ఇష్టం. అందుకే తరచూ తల్లి, ఆరుగురు తమ్ముళ్లు, నలుగురు సోదరీమణులతో గడుపుతుండేవారు. ఇనుము వ్యాపారి అయిన బాషా సేవలను వినియోగించుకోవడానికి ఎన్టీఆర్ 1984లో ఆయన్ను లోక్‌సభ స్థానానికి పోటీపెట్టగా, ఆనాటి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎన్‌జీరంగాను ఓడించి పార్లమెంటులో అడుగుపెట్టారు. తన పదవీకాలంలో దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింల కోసం ఎంతగానో శ్రమించారు. మరీ ముఖ్యంగా విద్యార్థులకు ఆయన అందించిన సేవలు మరువరానివి. గుంటూరు కీలక నేతగా అనేక అభివృద్ధి పనులను నిర్వహించారు.

అయితే తదుపరి 1996, 98ల్లో గుంటూరు నియోజక వర్గం నుంచి పోటీ చేసి నాటి కాంగ్రెస్ నాయకుడు రాయపాటి సాంబశివరావు చేతిలో ఓటమి చెందారు. 1999లో నరసారావుపేట నుంచి పోటీ చేసి కాంగ్రెస్ సీనియర్‌నేత నేదురుమల్లి జనార్ధనరెడ్డి చేతిలో ఓటమి పొందారు. అయితే ఆయన తెలుగుదేశం పార్టీని వీడలేదు. పార్టీ నిర్మాణాత్మక కార్యక్రమాలలో, సంస్థాగత వ్యవహారాల్లో చురుకైన పాత్ర పోషించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి 2002లో చంద్రబాబు ఆయనను రాజ్యసభ సభ్యునిగా నియమించారు. 2002 నుంచి 2008 వరకు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. పోలిట్‌బ్యూరో సభ్యులుగా ,పార్టీ ప్రధాన కార్యదర్శి, మర్కంటైల్ బ్యాంక్ ఛైర్మన్‌గా, టి.డి.పి మైనార్టీ విభాగ ఛైర్మన్‌గా బాషా పనిచేశారు. దేశంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు, విదేశాంగ విధానంపైన, వివిధ వర్గాల ప్రజల కష్టాలపై బాషా లోక్‌సభలో, రాజ్యసభ సభల్లో తన వాణిని వినిపించారు. సౌదీలో తెలుగువారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. మహిళల సంక్షేమం కోసం తెలుగుదేశం హయాంలో అమలుచేసిన దీపం పథకం రూపకల్పనలో కూడా బాషా ముఖ్యపాత్ర పోషించారు. టి.డి.పి ఇటీవల ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్‌ను రూపొందించడంలో బాషా ముఖ్య భూమిక పోషించారు. మైనార్టీల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించడంతో పాటు పెద్ద దిక్కుగా నిలిచారు. మృతిచెందేనాటికి ఆలీఘడ్ విశ్వవిద్యాలయ కమిటీ సభ్యుడిగా, ముంబై మర్కంటైల్ బ్యాంక్ చైర్మన్‌గా, చెన్నై షిప్పింగ్ యార్డు డైరెక్టర్‌గా ఉన్నారు.

– ఖాన్

### మరణం

మన జాతీయ జెండాను ఎగరవేయడానికి ఆగస్టు 15, 2013, గురువారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి గుంటూరు వెళుతుండగా, నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లి సమీపంలో కామినేని ఆసుపత్రి వద్ద డివైడర్‌ను ఢీ కొట్టడంతో ఆ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మ ృతిచెందగా, కారు డ్రైవర్ కు తీవ్రగాయాలయ్యాయి. 2014లో బీజేపీ ఎన్నిక తర్వాత దేశ వ్యాప్తంగా రాజకీయంగా చోటుచేసుకున్న పెనుమార్పులతోప్రభుత్వాలు మైనార్టీలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నా ప్రశ్నించే నాయకుడు లేకుండా పోవడం ముస్లింలను తీవ్రంగా కలచివేస్తుంది. ఆయన కుటుంబానికి చెందిన వ్యక్తులను పార్టీలోకి ఆహ్వానించాలని వారికి సరైన ప్రాతినిధ్యాన్ని కల్పించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవర్గానికి న్యాయం చేయాలని ముస్లిం మైనార్టీలు కోరుతున్నారు.

## జీవితం అమ్మూల్యమైంది..

# డ్రగ్స్‌కు బై చెప్పండి

**డాక్టర్. అయోధ్య ఆర్.కె**





జీవితం అమ్మూల్యమైంది. దాన్ని నిస్తేజంగా, నిరుపయోగంగాచేసే మాదక ద్రవ్యాలకు బై చెప్పేలా పాఠశాల, కళాశాల విద్యార్థులకు దీనిపై విస్తృతమైన ప్రచార,అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రముఖ మానసికనిపుణులు డాక్టర్ అయోధ్య చెబుతున్నారు. ఇందుకోసం పత్రికలు, టీవీ మాద్యమాలను ఉపయోగించు కోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

యువతలో సరదాగా మొదలైన అలవాటు ప్రాణాతంకంగా మారుతోంది.మారకద్రవ్యాలు తీసుకోవటమనేది జీవితాన్ని మెల్లమెల్లగా కోల్పోవడమే ఇదోక స్లోపాయిజనింగ్,మీడియా ఈ విషయాన్ని బాధ్యతగా తీసుకుని ప్రజలకు పత్రికల ద్వారా తెలియపరచాలని ఆయన ఆకాంక్షించారు.

### మత్తు పదార్థాలు రెండు రకాలు

1 నార్కోటిక్స్ 2. నాన్ నార్కోటిక్ మారక ద్రవ్యాలు : మార్ఫిన్, కొడిన్, హెరాయిన్‌లను నార్కొటిక్స్‌గా పేర్కొంటారు.

### వీటిని సేవించటం ఆరోగ్యానికి హానికరం

2.నాన్ నార్కోటిక్ : సారా తాగటం ధూమపానం లాంటివి వీటిలో దేనికి అలవాటు పడినా ఆనారోగ్యానికి గురి కావటం, డిప్రెషన్‌కు లోను కావటం జరుగును శరీర ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుంది.

### ఎలా అలవాటు పడుతున్నారు?

విద్యార్థి దశలో వసతి గృహాల్లో కొంతమంది దీనికి అలవాటు పడతారు ఈ డ్రగ్స్ తీసుకుంటె బాగావుంటుందని ఏదో కిక్ వస్తుందని సాటి విద్యార్థులు రెచ్చగొట్టి స్నేహితులకు అలవాటు చేస్తారు ఒకసారి వాడి చూద్దామని తరువాత డ్రగ్స్‌కి బానిసలవుతారు.

**డ్రగ్స్ తీసుకున్న తర్వాత తామేదో దేవుళ్లుగా మారినట్లు, అంతా తమ చేతుల్లో ఉన్నట్లు , అపరిమిత శక్తిసామర్థ్యాలు తమ సొంతం అయిన భ్రాంతి భావన కలుగుతుంది. దీన్నే హాల్యునేషన్ అంటారు. ఈ ఊబిలో పడుతున్నవారిలో ధనిక వర్గాల పిల్లలు ఎక్కువగా ఉన్నారు.**

### బాధితులు

బాధ్యతలేని వాళ్ళు బాగా డబ్బున్న కొంత మంది సినిమా బడాబాబులు వీటిని వాడి ఒత్తిడి తగ్గించుకుంటున్నారు. ధనికవర్గానికి చెందిన పిల్లలు, ఈ మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారు.

### గుర్తించడం ఎలా ?

ఇంటికి లేటుగా రావటం, సమయం పాటించక పోవటం, అలవాటులో మార్పులు,శక్తి లేనట్లుగా నీరసంగా ఉండటం, కళ్లుతిరిగినట్ల, సంబంధం లేకుండా ఏదో మాట్లాడటం, అనాసక్తంగా ఉండటం లాంటి లక్షణాలు ఉంటే డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించవచ్చు.యూరిన్ , రక్త పరీక్షల ద్వారా డాక్టర్లు డ్రగ్స్ వాడుతున్నారా లేదా అనేది గుర్తిస్తారు.


### డ్రగ్స్ దుష్ప్రభావాలు

- ఆకలి మందగించటం, భయంగా, అధైర్యంగా ఉండటం, కష్టాలు భరించలేకపోవటం లాంటి లక్షణాలు ఈ డ్రగ్స్ తీసుకునే వారిలో ఉంటాయి. వీటివినియోగంతో ఎయిడ్స్, కామెర్లు , లివరు దెబ్బ తినటం, జరుగుతుంది.
- మెదడు, నాడీ వ్యవస్థ దెబ్బతినటం, ఆటో ఇమ్యూన్ వ్యాధులు రావటంతో మరణం సంభవిస్తుంది.
- అధికమొత్తంలో డబ్బుల్ని మాదకద్రవ్యాలకు వినియోగించడంతో ఆర్థికంగా వెనుకబాటుకు గురవుతారు.
- తాగుడు, మాదకద్రవ్యాల వినియోగంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగి, విడాకులకు దారితీస్తుంది. ఈ విషయాలను మీడియా సమాజానికి చేరవేయాలి. ఈ ప్రక్రియను అభివృద్ధి చెందిన దేశాలలో వినియోగిస్తున్నారు. డ్రగ్స్‌ను వాడి మానేసినపుడు శరీరంలో కొన్ని మార్పులు వస్తాయి. మానసికంగా మరలా డ్రగ్స్ వాడలనుకోవటం
- ఏదీ తేల్చుకోలేక పోవటం, పనిలో ఏకాగ్రత లేకపోవడం డ్రగ్స్‌పై మనుసుపోవడం, శారీరకంగా బలహీనంగా ఉండటం,వణుకు రావటం, అసహనం, విశ్రాంతిలేకపోవడంతో మళ్లీ డ్రగ్స్ తీసుకోవాలంటారు.

### వైద్యం ఎలా ?

- డ్రగ్స్‌కు బానిసైనవారు తమంతట తామే ఈ దురలవాటునుండి మారలేరు.మానసిక వైద్యుడి ద్వారా డి ఎడిక్షన్ చికిత్స తీసుకోవాలి. మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారిని, ప్రత్యేక వైద్యాశాలలో ఉంచి ఎవర్షన్ థెరపి ఇవ్వాలి.
- మానసిక వైద్యుని సహాయంతో వైద్యం అందించాలి.ఇందుకోసం సహాయపునరావాస కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మానసిక వైద్యులు కోరుతున్నారు. ఎలాంటి మత్తు మందులకు బానిసలైన వారినైనా
- వైద్యం అందిస్తే వారు సాధారణ జీవితం గడపవచ్చు. మానసిక వైద్యంతో పాటు డ్రగ్స్ డి–ఎడిక్షన్ ద్వారా మరలా మంచి మనిషిగా చేయవచ్చు.

## ముస్లింలలో అభద్రత!



**న్యూఢిల్లీ : ఆగష్టు 10:** "ముస్లింలలో అభద్రతాభావం నెలకొంది. అందరినీ కలుపుకొనిపోవాలన్న ఆమోదభావన ఇప్పుడు ప్రమాదంలో పడింది"... అని పదేళ్లు ఉపరాష్ట్రపతిగా పని చేసిన హమీద్ అన్సారీ ఆందోళన వ్యక్తం చేశారు. 'మాజీగా మారడానికి ఒక్కరోజు ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'రాజ్యసభ టీవీ' కోసం కరణ్ థాపర్‌కు అన్సారీ ఇంటర్వ్యూ ఇచ్చారు. 'ఘర్ వాపసీలు, మూకగా కొట్టి చంపడాలు, హేతువాదుల హత్యలు... ఇవన్నీ భారతీయ విలువలను దిగజార్చేవే" అని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి (మతం ప్రాతిపదికన) భారతీయ తను ప్రశ్నించడమనేది తీవ్ర ఆందోళనకరమన్నారు. తమకు వ్యతిరేకంగా చేస్తున్న వ్యాఖ్యల నేపథ్యంలో ముస్లింలు అభద్రతాభావంలో ఉన్నారన్న అంచనాతో ఏకీభవిస్తారా అని ప్రశ్నించగా... అవును ఇది అక్షరాలా నిజం. దేశంలోని వివిధ ప్రాంతాల వారు నాతో ఈ అభిప్రాయం పంచుకున్నారు. ముస్లింలలో అభద్రతాభావం, ఇబ్బందికర భావన పెరుగుతోంది" అని అన్సారీ పేర్కొన్నారు. కొందరు బీజేపీ నేతలు మైనారిటీ లపై చేసిన వ్యాఖ్యల గురించి ప్రశ్నించగా.. అలా మాట్లాడిన వ్యక్తికి ఏమీ తెలియనివాడై ఉండాలి" లేదా... దురుద్దేశపూరితంతో మాట్లాడే వాడై ఉండాలి" అని అన్సారీ పేర్కొన్నారు. మైనారిటీలు అభద్రతాభావంతో ఉన్నారన్న విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకొచ్చారా అని ప్రశ్నించగా.. ప్రధానికీ, పలువురు మంత్రలకూ ఈ విషయం చెప్పాను' అని బదులిచ్చారు.

## రాజధానిలో ఆర్మికీ స్థలం కేటాయించాలి

### మేజర్ జనరల్ శ్రీనివాసరావు

**రా.వా.ప్రతినిధి–అమరావతి :** తెలంగాణ, ఆంధ్రాసబ్ ఏరియా ఆర్మిజనరల్ ఆఫీసర్ కమాండింగ్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేజర్ జనరల్ ఎన్. శ్రీనివాసరావు వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న ఆర్మీ విభాగానికి అవసరమైన భూమి కేటాయింపు జరపాలని కోరారు. అలాగే రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా రక్షణ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై దినేష్ కుమార్ శ్రీనివాసరావు చర్చించారు.

# చిన్ని కృష్ణా నిన్ను చేరికొలుతు...

జన్మాష్టమి సంస్కృతం పదం. శ్రీ మహావిష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్ధరించడానికి హిందూ ఇతిహాసాల ప్రకారం 8వ అవతారం శ్రీకృష్ణుడు జన్మదినం. కృష్ణ జన్మాష్టమిని లేదా గోకులాష్టమి లేదా అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుడు దేవకి వసుదేవులకు 8వ సంతానంగా శ్రావణమాసము కృష్ణ పక్షం అష్టమి తిథి రోజు కంసుడు చెరసాలలో జన్మించాడు.

కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు,అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యం పెడతారు. ఉయాల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహాల్ని పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు. పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అని పిలుస్తారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది.. దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ... అన్న గీతోపదేశంతో మానవాళికి దిశానిర్దేశం చేశారు కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన.






**సామూహిక వేడుకలు యాదవుల ప్రత్యేకం**

కృష్ణుడు అనగానే యాదవులు గుర్తుకొస్తారు. పండుగ రోజున ప్రత్యేక పూజలు చేసి గ్రామాల్లో, పట్టణాల్లోనూ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. యాదవులు అత్యధికులు కలిగిన గ్రామాల్లో కృష్ణాష్టమికి ఒకరోజు ముందు నుంచే ఈ వేడుకల్లో నిమగ్నమవుతారు. అర్ధరాత్రి నుంచి వేడుకలను ప్రారంభిస్తారు. తమ చిన్నారులను బాల కృష్ణుడు, గోపికల వేషధారణలతో అందంగా అలంకరిస్తారు. కృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి సహపంక్తి భోజనాలతో వేడుకలను ముగిస్తారు. ఈవేడుకల్లో గ్రామాల్లోని ఇతర కులస్థులు సైతం పాలుపంచుకోవడం పండగకు మరింత వన్నె తీసుకొస్తోంది

**తిరుమల శ్రీవారి ఆస్థానంలో వేడుకలు**

తిరుమల ఆలయంలో శ్రీనివాసుని ప్రక్కనే రజతమూరి శ్రీకృష్ణుని విగ్రహం పూజలందుకుంటూ ఉంటుంది. 11వ శతాబ్దానికి పూర్వమే కృష్ణుడి విగ్రహం ఉన్నట్లు శాసనాధారాలు చెబుతున్నాయి. పండుగరోజు సాయంత్రం శ్రీవారు ప్రత్యేకంగా కొలువుదీరుతారు. ఈ కొలువును 'గోకులాష్టమీ ఆస్థానం' అని వ్యవహరిస్తారు. సర్వాలంకార భూషితుడైన స్వామి సర్వభూపాల వాహనంలో ఆస్థానానికి విచ్చేస్తారు. పౌరాణికులు భాగవత పురాణంలోని శ్రీకృష్ణావతార ఘట్టాన్ని చదివి వినిపిస్తారు. మరునాడు నాలుగు మాడ వీధుల్లో శిక్యోత్సవం (ఉట్ల పండుగ) కోలాహలంగా జరుగుతుంది.

– బోస్

## కొత్త సీజేఐ దీపక్ మిశ్రా



**న్యూఢిల్లీ :** భారత 45 వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తి జేఎస్ ఖేహర్ గత నెలలో తదుపరి సీజేఐగా జస్టిస్ దీపక్ మిశ్రా పేరును నామినేట్ చేశారు. ఈ నెల 27 న జేఎస్‌ఖేహర్ పదవీ విరమణ చేస్తున్నారు. జస్టిస్ దీపక్ మిశ్రా 1953 అక్టోబర్ 3న పుట్టారు. 1977 ఫిబ్రవరి 14 న అడ్వకేట్‌గా నమోదు చేసుకుని రాజ్యాంగ, సివిల్, క్రిమినల్, రెవెన్యూ, సర్వీస్ అండ్ సేల్స్ టాక్స్ వ్యవహారాల్లో ఒడిశా హైకోర్టులో సేవలందించారు. 1996 జనవరి 17న ఒడిశా హైకోర్టుఅదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 మార్చి 3 మధ్యప్రదేశ్‌హైకోర్టుకు బదిలీ అయ్యారు. 1997 డిసెంబరు 19న పర్మినెంట్‌జడ్జిగా నియమితులయ్యారు. 2009 డిసెంబరు 23న పాట్నా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, 2010 మే 24న ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టారు. 2011 నవంబర్ 10వ సుప్రీంకోర్టు జడ్జిగా ప్రమోట్ అయ్యారు.

## జీవో 279 రద్దుపై హర్షం

**రా.వా.ప్రతినిధి-విజయవాడ :** మున్సిపల్ కార్మికుల పొట్టకొట్టే జీవో 279 హైకోర్టు రద్దు చేయడం పై ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 2015 డిసెంబరు31వ తేదీ ప్రభుత్వం ఈ జీవో విడుదల చేసి కార్మికుల పని భద్రతకు ముప్పు కలిగించే విధంగా వ్యవహరించగా ఈ ఈ జీవో రద్దు కోసం ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ సొంతగా, ఇతర కార్మిక సంఘాలతో ఏర్పాటు చేసిన జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో అనేక దఫాలుగా ధర్నాలు, నిరసనలు ముట్టడి వంటి వివిధ రూపాల్లో పోరాటాలు సాగాంచిందని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా 279 జీవో అమలుకు ఉపక్రమించిందన్నారు. పోరాటం మరింత ఉధృతం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల ఒత్తిడిని తట్టుకోవడానికి తూతూ మంత్రంగా చర్చలు జరిపి ప్రస్తుతానికి ఈ జీవో 279ని అమలు చేయమని, అబయాన్స్‌లో ఉంచుతామని హామీ ఇచ్చిందన్నారు. కాని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా కొద్దిరోజులకే మాట మార్చి కార్మిక సంఘాలతో జరిగిన చర్చలను ఉల్లంఘించి గుంటూరు కార్పొరేషన్‌లో మొత్తం పనిని ప్రైవేటు కాంట్రాక్టుకు ఇవ్వడానికి ఈ ఏడాది జులై 19న నోటిఫికేషన్ జారీచేసిందన్నారు. దీని ప్రకారం ఈ నెల 10న ఆఖరి తేదీగా ప్రకటించగా దీనిని సవాల్ చేస్తూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ రెల్లి మహిళా సమాఖ్య శానిటరీ యూనియన్, షిరిడీసాయి వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో హైకోర్టులో రిట్ పిటిషన్ నెంబరు 25359, 2017 దాఖలైందన్నారు. దీనిపై హైకోర్టు వాద ప్రతివాదనలు విన్న తరువాత 279 జీవోని విడుదల చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని చెప్పిందన్నా. జీవో చెల్లుబాటు కాదని హైకోర్టు న్యాయమూర్తి ఏవీ శేషసాయి తన తీర్పులో వెల్లడించి జీవోను కొట్టివేయడం హర్షణీయ మన్నారు.


# అందమే ఆనందం..

'ఎ థింగాఫ్ బ్యూటీ ఈజ్ జాయ్ ఫరెవర్' అన్న జాన్‌కీట్స్ కొటేషన్ ఎప్పటికీ మర్చిపోలేం. ఎందుకంటే అది అక్షరాలా నిజం కనుక. కులాలు, మతాలు, ప్రాంతాలతో సంబంధం లేకుండా, లింగ వర్గ విభేధాల్లేకుండా ప్రతొక్కరినీ అందాన్ని చూడగానే ముచ్చటపడిపోతాం. ఒక పువ్వు, ఓ పక్షి, ఒక వస్తువు, ఓ ప్రాంతం – ఏదైనా సరే, అందంగా, ఆహ్లాదంగా కనిపిస్తే మెడ వెనక్కి తిప్పి మరీ చూస్తాం. కళ్ళార్పకుండా అలా చూస్తుండిపోతాం. ఇక వ్యక్తుల సంగతయితే చెప్పనవసరమే లేదు.

అందంగా కనిపించాలని బోల్డంత ఖర్చుపెడతాం, బోలెడన్ని ప్రయాసలు పడతాం. ప్రశంసలకోసం తపించిపోతాం. ఓ చిన్న కాంప్లిమెంట్ వస్తే పరవశించిపోతాం. ఇదంతా మానవసహజం. ఈ నైజం వల్లే అందాలపోటీలు బ్రహ్మాండంగా రక్తికడుతున్నాయి. వాటిని క్యాష్‌చేసుకుంటూ లక్షల కంపెనీలు బాగుపడుతున్నాయి. ప్రపంచమంతా అందాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తోందంటే అతిశయోక్తి కాదు.

ఇంతకీ ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటే అసలు అందమంటే ఏమిటి? దానికి సరైన నిర్వచనం ఏ ఒక్కరైనా చెప్పగలరా? ఊహూ చెప్పలేరంటే చెప్పలేరు. ముక్కూమూతీ బాగుండటం అని, చక్కటి దుస్తులు ధరించడం అని, ఫ్యాషనబుల్‌గా అలంకరించుకోవడం అని – రకరకాలుగా సమాధానాలు చెప్పే ప్రయత్నం చేస్తారు కానీ, నిజానికి అవేవీ సిసలైన నిర్వచనాలు కావు.

ఫలానా కొలతల ప్రకారం ఉంటే బాగుంటారని, ఫలానా తరహా వస్త్రాలు అందాన్నిస్తాయని, యాక్సెసరీస్‌వల్ల సౌందర్యం వస్తుందని చెప్పడం లాంటివి కొంతవరకే నిజం. కనుముక్కు తీరు బాగున్నప్పటికీ కొందరు ఏమాత్రం ఆకర్షణీయంగా వుండరు. ఇంకొందరు ఏ ఒక్క ఫీచరూ సవ్యంగా ఉండకపోయినా ఇట్టే ఆకట్టుకుంటారు. ఒక హుందాతనం వల్ల, మాటతీరువల్ల, ప్రేమగా పలకరించడంవల్ల, నిజాయితీవైఖరివల్ల, జాలీదయావల్ల అందం, ఆకర్షణ వస్తాయనేది కాదనలేని నిజం. అంతేకాదు, విజ్ఞానంతో, వివేకంతో ముఖంలో తేజస్సు వస్తుంది. అన్నిటినీ మించి ఆరోగ్యంగా, ఆహ్లాదంగా వుంటే అందంగా, శోభాయమానంగా కనిపిస్తారు.



రూపురేఖలనేవి సహజమైనవి. అవెలా ఉన్నా మనం ఏమీ చేయలేం. కోట్లు మూలుగుతుంటే మహా అయితే కాస్తంత ప్లాస్టిక్ సర్జరీ చేయించుకోగలం. అంతకంటే ప్రధానం మన ముఖంలో తేటదనం, తేజస్సు. వాటికోసం మనం ఏమీ ఖర్చుపెట్టనవసరం లేదు. వేళ ప్రకారం తిండి, నిద్ర వుండేలా చూసుకోవాలి. ఆ తినే ఆహారం కాస్తంత పోషకాహారం అయ్యుండాలి. ఇంకా ముఖ్యమైన సంగతేమంటే.. రోజూ కాసేపు ధ్యానం గనుక చేయగలిగితే చాలు. కనీసం అరగంట ధ్యానం చేసినా అది రోజంతా ఎదురయ్యే చిరాకులూ పరాకుల్ని పోగొట్టి మనల్ని అందంగా, ఆనందంగా ఉంచుతుంది. చేయాల్సిందల్లా కేవలం శ్వాసమీద ధ్యాసపెట్టడం.. అంతే! మనసులో నిరంతరం రేగే ఆలోచనలకు కాస్తంత చెక్‌పెట్టి, ధ్యాస ఎక్కడికో వెళ్ళినప్పుడల్లా దాన్ని తిరిగి శ్వాసమీదికి తెచ్చే ప్రయత్నం చేస్తే చాలు మీరు విజయం సాధించినట్లే! ఇంత తేలికైన ధ్యానం గొప్పగొప్ప డిజైనర్ చీరలు, వెలకట్టలేని నగల కంటే విలువైన అందాన్నీ ఆత్మవిశ్వాసాన్నీ తెచ్చిపెడుతుంది. అంతకంటే కావల్సిందేముంది చెప్పండి! చేసి చూడండి.. మీరు ఒప్పుకోవడమే కాదు, ఇతర్లచేత కూడా చేయిస్తారు.

# రాజ్యసంక్రమణపై రణభేరి 'షేక్ బికారి'

**షేక్ బిఖారి సాహెబ్ (1819- 1858)**



10 సామ్రాజ్యవిస్తరణకు ఆంగ్లేయుడు జనరల్ డల్హాసీ రూపొందించిన రాజ్య సంక్రమణ సిద్ధాంతం పట్ల ఆగ్రహోగ్రుడుడై స్వదేశీపాలకులకు అండగా, పరాయి పాలకుల పై రణదుంధబి మ్రోగించిన యోధుడు షేక్ బిఖారి సాహెబ్. బీహార్ రాష్ట్రం రాంచి జిల్లా బుడ్‌మూ థానా పరిధిలోని హుప్టే గ్రామంలో ఆయన 1819లో జన్మించారు. స్వగ్రామంలో ప్రాథమిక విద్య తరువాత సైనికునిగా ఉద్యోగంలో చేరారు. బడాకాఘడ్-జగన్నాథ్‌పూర్ పాలకుడు ఠాకూర్ విశ్వనాథ్ సహదేవ్ ఆహ్వానం మేరకు ఆయన సంస్థానంలో చేరి అచిరకాలంలో దివాన్ పదవి చేపట్టారు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఉన్నతాధికారి లార్డ్ డల్హాసీ రాజ్య సంక్రమణ సిద్ధాంతం తెచ్చిపెట్టిన ప్రమాదాన్ని గ్రహించి ఆంగ్లేయులతో ఇక పోరాటం తప్పదన్న నిర్ణయానికి వచ్చారు. ఆంగ్లేయుల చర్యల పట్ల అసహనంతో ఉన్న స్వదేశీ పాలకులను సమైక్య పర్చేందుకు అమానత్ అలీ అన్సారి, కరామత్ అలీ అన్సారి, షేక్ హోరే అన్సారి తదితరులను తన ప్రతినిధులుగా వివిధ ప్రాంతాలకు పంపారు. ఒక వ్యూహం ప్రకారంగా ఆంగ్ల సైన్యంలోని రాం విజయ్ సింగ్, నాదిర్ అలీల సహకారం రాబట్టి 1857లో హజారీబాగ్ జిల్లా రాంఘడ్‌లోని ఆంగ్లేయుల సైనిక స్థావరం మీద దాడి చేసి తొలి విజయం సాధించారు. ఆ విజయం తెచ్చిపెట్టిన ఉత్సాహంతో షేక్ బిఖారి సాహెబ్ తన బలగాలతో సంతాల్ పరగణాలోకి ప్రవేశించారు. పరగణాలోని దుంకా వద్ద స్వదేశీ బలగాల రాక కోసం ఎదురు చూస్తు కూర్చున్న ఆంగ్లేయాధికారిని పరాజితుడ్ని చేశారు. ఈ పోరాటంలో అధికారి మృత్యువాద పడ్డాడు. బిఖారి సాధించిన ఈ ఘన విజయాలతో సంతసించిన ఠాగూర్ విశ్వనాథ్ సహదేవ్ విజయోత్సవాలు జరిపారు. ప్రతికారం లక్ష్యంగా ఈస్ట్ ఇండియా కంపెనీ బలగాలు దానాపూర్ స్థావరంలో పెద్దఎత్తున కేంద్రీకృతమైన విషయం తెలుసుకుని షేక్ బిఖారి, టికౌత్ ఉమ్రావ్ సింగ్ తమ బలగాలతో రాంఘడ్ చేరుకున్నారు. అక్కడ ఇరుపక్షాల మధ్య భయనక పోరాటం సాగింది. ఆంగ్లేయుల భారీ బలగాలను ఎదుర్కొడానికి షేక్ బిఖారి సైనికుల వద్దనున్న ఆయుధ సంపత్తి చాల్లేదు. చివరకు బాణాలు, వడిసెలు రాళ్ళు- రప్పలతో స్వదేశీ బలగాలు ఆంగ్లసైన్యంతో తలపడ్డాయి. ఆంగ్లేయాధికారులకు కంటి మీద కనుకు లేకుండా చేసిన ఈ పోరాటకు వ్యూహకర్త షేక్ బిఖారి మీద కంపెనీ అధికారులు ఆరెస్టుకు దృష్టి సారించారు. స్వదేశీ సైన్యంలోని దురాశాపరులను ఆకర్షించి, ప్రలోభపెట్టి షేక్ బిఖారి స్థావరం రహస్యాన్ని తెలుసుకున్నారు. ఆంగ్ల సైన్యాధికారి మెక్‌డోనాల్డ్ భారీ బలగాలతో సాగి షేక్ బిఖారి, టికౌత్ ఉమ్రాన్ సింగ్‌లను నిర్భంధించారు. ఆ ఇరువురి మీద ఎటువంటి విచారణ జరపకుండా 1858 జనవరి 8న షేక్ బిఖారి, టికౌత్ ఉమ్రాన్ సింగ్‌లను చెట్టుకు ఉరిదీశారు. ఆ సందర్భంగా అని కమాండ‌ర్ మెక్‌డొనాల్డ్ షేక్ బిఖారి సాహెబ్ గురించి ప్రస్తావిస్తూ, తిరుగుబాటుదారుల్లో కెల్లా అత్యంత ప్రమాదకారి అని పేర్కొన్నాడంటే షేక్ బిఖారి సాహెబ్ ఆంగ్లేయులను ఎంతగా హడలెత్తించారో తెలుస్తుంది.

**(ముస్లిం స్వాతంత్ర్య సమరయోధులు ఆల్బమ్ 'చరితార్థులు' నుంచి....)**



**Syed Naseer Ahamed**
**Mobile: 9440241727.**
**E-mail: naseerahamedsyed@gmail.com**

# రాజ్యసభ సీటే కాదు... గుజరాత్ కూడా మాదే!

**అహ్మద్ పటేల్**



**న్యూఢిల్లీ :** రాజ్యసభకు తాను పోటీచేసిన అంశాన్ని బీజేపీ అనవసరంగా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కాంగ్రెస్ సభ్యుడు అహ్మద్ పటేల్ మండిపడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. తన గెలుపు ప్రభావం కార్యకర్తల్లో స్ఫూర్తి నింపిందని, కొత్త ఉత్తేజాన్ని కలిగించిందని ఆయన అన్నారు. 'గుజరాత్‌ను కూడా గెలుచుకుంటాం. దీన్ని కూడా బీజేపీ ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. అదే వారి ఓటమికి కారణమవుతుం'దని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 1995 నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో లేదు. జంతర్‌మంతర్ వద్ద గురువారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఈయన పాల్గొన్నారు. కేంద్ర నిఘా సంస్థలను ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా దుర్వినియోగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వీరిలో రాజ్యాంగబద్ధమైన వ్యక్తి అని, మరొకరు రాజ్యాంగేతర శక్తి అని ఆయన అభివర్ణిస్తూ,వీరిని చూస్తేనే బీజేపీ నేతలు కూడా భయపడుతున్నారని ఆయన అన్నారు. 'అధికారాన్ని వదిలిపెట్టు' అనే నినాదాన్ని యువజన కాంగ్రెస్ చేపట్టాలని ఆయన సూచించారు.

# మోడీ కేబినేట్‌లో 'కొనకళ్ల' కు బెర్త్....?



**రా.వా.ప్రతినిధి-మచిలీపట్నం :** రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో భేషరుతుగా మద్దతు తెలిపిన ఏపీలోని టీడీపీ, తెలంగాణలోని టీఆర్ఎస్‌కు బీజేపీ బంపర్ ఆఫర్ ఇవ్వనుందని ఢిల్లీలో ప్రచారం జరుగుతోంది, గుజరాత్ నుంచి రాజ్యసభకు వస్తున్న అమిత్‌షాకు మంత్రి వర్గంలో చేర్చుకోవటానికి ప్రధాని మోడీ తన మంత్రివర్గాన్ని విస్తరిస్తున్న నేపథ్యంలో... ఇక్కడ టీడీపీకి, అక్కడ టీఆర్ఎస్‌కు క్యాబినేట్‌లో బెర్త్‌ను రిజర్వు చేసినట్టు తెలుస్తోంది. ఎన్డీయే భాగస్వామిగా టీడీపీ ఇప్పటికే ఇద్దరికి మంత్రి పదవులు సాధించింది. గడచిన మూడేళ్లల్లో బీజేపీకి అతి విధేయత ప్రదర్శిస్తోంది. దీంతో టీడీపీకి మరో పదవిని ఇవ్వాలని మోడీ భావిస్తున్నారు. ఐతే ఈ పదవి ఎవరిని వరిస్తుందనే ప్రశ్నలు తెరమీదకు రాగి... బీసీ నాయుకుడు, వివాదరహితుడు బందరు పార్లమెంటు సభ్యుడు కొనకొళ్ల నారాయణ పేరు విరనిపిస్తోంది. టీడీపీకి వీర విధేయుడే కాదు, తనకు అత్యంత సన్నిహితుడు కావటంతో కొనకళ్లకే చంద్రబాబునాయుడు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు రాజకీయవర్గాల విశ్లేషణ, కాపు వర్గం నుంచి మరో ఎంపీ పేరు పరిశీలనకు వచ్చినప్పటికీ.. బీసీ వర్గాలకే బెర్త్ ఇవ్వనున్నట్టు బీజేపీ అధిష్ఠానం తేల్చటంతో కొనకళ్ల నారాయణకు ఈ సారి పదవీ యోగం తప్పదని తెలుస్తోంది. బందరు పార్లమెంటరీ చరిత్రలో రెండు సార్లు ఎంపీగా గెలిచిన ఏకైక నేతగా కొనకళ్ల రికార్డు సృష్టించారు. హ్యాట్రిక్ సాధించాలనే ధ్యేయంతో నియోజకవర్గంపై పట్టు పెంచుకుంటున్నారు. మచిలీపట్నం సహా ఆయన నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. మచిలీపట్నం-మంగినపూడి బీచ్ ఫోర్‌వే పనులు ప్రారంభించటానికి విశేషకృషి చేశారని కార్యకర్తలు చెబుతున్నారు. కేవలం బీసీ వర్గాల్లోనే కాకుండా కృష్ణాజిల్లాలోని అన్ని వర్గాల తోనూ ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇక పార్టీలోనూ ఆయనకు మంచి ప్రాధాన్యం ఉంది. వాస్తవానికి మూడు నెలల కిందటే కేంద్ర మంత్రి విస్తరణ జరుగుతోందని కొనకళ్ల పేరును పరిశీలిస్తున్నారని ప్రచారం జరిగింది. ఈ సారి మంత్రి వర్గ విస్తరణ ఖాయం కావటంతో బందరు పార్లమెంటరీ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కొనకళ్లకు అవకాశాలు పెరిగినట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి సుజనా చౌదరి, అశోక్ గజపతి రాజు ఇప్పటికే మంత్రి వర్గంలో ఉన్నారు. లోకేష్‌బాబుతోనూ కొనకళ్లకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ స్థితిలో కొనకొళ్లకు పార్టీ నుంచి పూర్తి మద్దతు ఖాయంగా కనిపిస్తోంది. ఇక తెలంగాణలో టీఆర్ఎస్ కూడా ఎన్డీయే కూటమిలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవలే ఎంపీ కవిత నేతృత్వంలో టీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. తెలంగాణలో పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని ఈ బృందం కోరినట్టు బయటకు చెబుతున్నా.. కేంద్ర ప్రభుత్వంలో తమకు అవకాశం ఇవ్వాలని కోరినట్టు ప్రచారం జరుగుతోంది. ఐతే ఎన్డీయేతో కలిస్తే రాష్ట్రంలో ముస్లిం ఓటు బ్యాంకును కోల్పోతామని కొందరు టీఆర్ఎస్ నేతలు అక్కడక్కడ గొణుక్కుంటున్నా... కేసీఆర్ ముందు ఈ విషయాన్ని స్పష్టం చేయలేక పోతున్నారు. ఎన్నికల వరకూ కేసీఆర్‌ను దగ్గరకు తీసి తెలంగాణలో బలపడాల నేది బీజేపీ వ్యూహం. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతుకు కృతజ్ఞతగా బీజేపీ ఈ ఆఫర్ ఇస్తున్నట్టు రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది.


## మన కోసం


| | | | | |
|---|---|---|---|---|
| | శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| రెస్టారెంట్స్ | బిర్యానిస్ | విజయవాడ | బిర్యానిస్ | 7032202222 |
| | స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| | ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |
| షాప్స్ | రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| | కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| | వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 9848407935 |
| | చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| | ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

**మ్యారేజీ లింగ్స్**

| | | |
|---|---|---|
| షేక్ జానీ | విజయవాడ | 9948450761 |


# జవాన్ల కంటే ఆరెస్సెస్సే ముఖ్యమా?

## అరుణ్‌జైట్లీ తీరుపై విమర్శలు



**న్యూఢిల్లీ :** రేపటి వెలుగు కోసం దేశ రక్షణలో ఈరోజు అసువులు బాసే జవాన్ల కంటే మతఛాందన వాదంతో ఊగిపోయే అరెస్సెస్ ముఖ్యమన్న రీతిలో వ్యవహరించిన రక్షణ మంత్రి అరుణ్‌జైట్లీ తీరుపై నలుచెరుగులా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ దాడిలో మృతి చెందిన అరెస్సెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు గత తిరువనంతపురానికి ఒక మిలటరీ వాహనాన్ని అరుణ్‌జైట్లీ వినియోగించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని విమర్శలు రేగుతున్నాయి. జైట్లీ పరామర్శించిన అరెస్సెస్ కార్యకర్త కుటుంబం నివాసానికి కొద్ది దూరంలోనే దేశ రక్షణలో అసువులు బాసిన వాయుసేన జవాను 25 సంవత్సరాలకే శత్రువుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన సుఖోయ్ యుద్ధ విమాన పైలట్ ఎస్ అచ్చుదేవ్ కుటుంబమూ తీవ్ర మనోవేదనతో కుమిలి పోతోంది. ఈ కుటుంబాన్ని పరామర్శించకుండానే జైట్లీ వెనుదిగారు. ఆరెస్సెస్ కావచ్చు లేదా మరే ఇతర వ్యక్తి కావచ్చు వేదనలో ఉన్న మృతుల కుటుంబాన్ని పరామర్శించేందుకు అరుణ్‌జైట్లీ వ్యక్తిగత హోదాలో వెళ్లడాన్ని ఎవరూ తప్పుపట్టరు. కానీ ఆర్తిక మంత్రి అరుణ్‌జైట్లీ తనకు అప్పగించిన రక్షణశాఖ అదనపు బాధ్యతల హోదాను విస్మరించి నడుచుకున్న తీరును పదుగురు తీవ్రంగా గర్హిస్తున్నారు. పిన్న వయసులోనే దేశరక్షణలో ప్రాణాలు కోల్పోయిన యువపైలట్ కుటుంబం ఎంతటి విషాదంలో ఉంటుందో ఊహకే అందనిదిగా ఉంది. అలాంటి వాస్తవికతను గుర్తించకుండా గత కొన్ని రోజులుగా సీపీఎం-బీజేపీ, అరెస్సెస్ పక్షాల మధ్యన రాజకీయ దాడులు జరుగుతున్న వామపక్ష కూటమి అధికారంలో ఉన్న కేరళలో ఈ ఘటన చోటు చేసుకోవడం రాజకీయ విమర్శలకు తెరలేపింది.దేశం కోసం ప్రాణాలు విడిచిన యువజవాను కుటుంబాన్ని పరామర్శించేందుకు రక్షణ మంత్రి జైట్లీకి సమయం లేక పోయిందని రాజకీయ ప్రత్యర్థులు ఆగ్రహిస్తున్నారు.




**శ్రీ కల్కి అందరివారు**

విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి,
ఎం.బేగ్
లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు
3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో
హా హా 1 లా ఇలాహా
హూ హూ 2 ఇల్లల్లాహు
హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహి
8143307812
ఎవరూ నరకానికి పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ..

## కంపెనీల మధ్య పోటీ..

# కస్టమర్లు ఖుషీ

**నాలుగు ప్రధాన కంపెనీల మధ్య 'డేటా' పోరు'జియో'తోనే ఇది షురూ..**

**న్యూఢిల్లీ :** ఎయిర్‌టెల్ రూ.399,84 జీబీ డేటాతో కొత్తప్లాన్‌కు మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. అంతకుముందు ఇదే ధరతో 70 రోజుకు చెల్లుబాటును అందించింది. రిలయన్స్ జియో కూడా రూ.399 ప్లాన్‌కు 84 రోజులు చెల్లుబాటుతో రోజుకు 1జీబీ డేటాను అందిస్తూ 84 రోజులకు 84 జీబీ డేటాను అందించడంతో పాటు వాయిన్ కాల్స్‌ను, మెసేజ్‌లను ఉచితంగా అందజేస్తోంది.అంటే ఏదో విధంగా వినియోగదారుడి మనసు గెలుచుకునేందుకు టెలికాం కంపెనీలు ప్రయత్నిస్తున్నాయన్న మాట.వీరిమధ్య పోటీ ఏమోగానీ,వినియోగదారుడు మాత్రం పుల్ హ్యాపీగా ఉంటున్నాడు.ఏ కంపెనీ ఎలాంటి ఆఫర్ ఇస్తోందో చూసి మరీ జాగ్రత్తగా అడుగులు వేస్తున్నాడు.అయితే ఈ రకమైన పోటీకి అసలు ముందు తెరలేపిందే..'జియో'.దీంతో మిగతా కంపెనాలు కూడా ఆ బాటలో నడవక తప్పడం లేదు.టెలికాం రంగంలో ముందు వరుసలో ఉన్న నాలుగు ప్రధాన టెలికాం కంపెనీలు,వారిచ్చే ఆఫర్‌లను ఒకసారి పరిశీలిద్దాం.

**ఎయిర్‌టెల్ రూ.399 ప్లాన్,84 జీబీ డేటా**

నివేదికల ప్రకారం..ఎయిర్‌టెల్ రూ.399 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటు, రోజూ 1 జీబీ డేటాతో పాటు లోకల్,ఎస్టీడీ అన్‌లిమిటెడ్ ఆఫర్ అందిస్తోంది.అలాగే 4జీ హ్యాండ్‌సెట్ వాడుతున్న వారికి ఇలాంటి ఆఫర్‌నే ప్రకాటించింది.అయితే చెల్లుబాటు మాత్రం 70 రోజులే.అలాగే రూ.399 ప్లాన్,70 రోజుల చెల్లుబాటులో వచ్చేది కూడా ఇలాంటి నిబంధనలే వర్తిస్తాయి.అంటే రోజుకు ఒక జీబీ డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్ వగైరా.అయితే ఇవి కేవలం 4జీ హ్యాండ్‌సెట్‌లు వాడుతున్నవారికి మాత్రమే అందుబాటులో ఉంది.వినియోగదారుడు రీచార్జ్‌లను ఎయిర్‌టెల్ సైట్లలో కూడా చూసుకునే అవకాశం ఉంది. అలాగే 84 జీబీ డేటా పొందేందుకు ఎయిర్‌టెల్ కు మరో ప్లాన్ ఉంది. రూ.293 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటు,అన్‌లిమిటెడ్ లోకల్,ఎస్టీడీ కాల్స్ ఎయిర్‌టెల్ టు ఎయిర్‌టెల్,రోజుకు 1 జీబీ డేటా వస్తుంది.చివరగా,మరో ప్లాన్ రూ.449తో 84 రోజుల చెట్లుబాటు,అన్‌లిమిటెడ్ లోకల్,ఎస్టీడీ కాల్స్, 1జీబీ డేటా ఫ్రీ.అయితే రోజులో 1 జీబీ డేటా కన్నా ఎక్కువ వాడితో ఎయిర్‌టెల్ నియమ నిబంధనల మేరకు డేటా వేగం తగ్గుతుంది.అయితే ఎంత వేగం ఉంటుందనేది ఎక్కడా చెప్పలేదు.మిగిలిన పోయిన డేటాను తరువాత రోజుకు మారుస్తారు.

**రిలయన్స్ జియో రూ.399 ప్లాన్,84 జీబీ డేటా**

రిలయన్స్ జియో ప్రీపెయిడ్ ప్లాన్ రూ.399,84 రోజుల చెల్లుబాటుతో వస్తోంది.ఈ ప్లాన్‌తో పాటు 1 రోజూ 1 జీబీ డేటా పొందవచ్చు.ఒకవేశ 1 జీబీ దాటి ఉపయోగించుకున్నట్లయితే 128 కేబీపీఎస్‌తో స్పీడ్ ఉంటుంది. ఈ ప్లాన్‌లో కాల్స్‌తోపాటు ఎస్టీడీ,రోమింగ్ అంతా ఉచితమే.56 రోజుల చెల్లుబాటుతో వచ్చే రూ.309,349 ప్లాన్‌ల్లో కూడా వాయిస్ కాల్స్ ఫ్రీ.రూ.309 లో రోజుకు 1 జీబీ డేటా వస్తుంది,రే.349 ప్లాన్‌లో మొత్తంగా 20 జీబీ వస్తుంది.ఒకవేళ వినియోగదారుడు డేటా వినియోగ పరిధి దాటితేనెట్ స్పీడ్ 128 కేబీపీఎస్ వస్తుంది.

**వొడాఫోన్ 84 రోజుల రీచార్జి**

వొడాఫోన్ రూ.445లతో 84 రోజులు చెల్లుబాటు అయ్యేలా విద్యార్థుల కోసం కొత్త ప్లాన్ తెచ్చింది.దీంతో పాటు ఓలా, జోమేటోలో డిస్కోంట్లను కూడా అందిస్తోంది.ఈ ప్లాన్‌లో వాయిస్ కాల్స్, ఎస్‌ఎంఎస్‌లు ఉచితం.దీంతో వినియోగదారులు మళ్లీ రీచార్జి చేసుకోవాల్సి అవసరం లేదు.

**ఐడియా 84 జీబీ డేటా ప్యాక్**

ఐడియా 84 రోజుల చెల్లుబాటు ప్లాన్‌ను తీసుకొచ్చింది.అయితే ఇది కేవలం మొట్టమొదటిసారి రీచార్జి చేసుకునే వారికి మాత్రమే.దీని ధర రూ.452.నేషనల్ కాల్స్ ఉచితం.అలాగే రోజుకు 1 జీబీ 3జీ డేటా,పరిధి మించితే మాత్రం 80 కేబీపీఎస్‌కు స్పీడ్ తగ్గిపోతుంది.అయితే ఇందులో ఉన్న సమస్యల్లా ఏంటంటే ఢిల్లీలో ఈ ప్లాన్ 3జీకే పరిమితం.4జీ ఉండదు. అలాగే రూ.297 ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ ఐడియా నుంచి ఐడియాకు మాట్లాడుకోవచ్చు.దీంతో పాటు 1 జీబీ డేటా కూడా వస్తుంది.అలాగే ముంబై సర్కిల్‌లో రూ.395 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో వస్తుంది.ఎస్టీడీ కాల్స్‌తో పాటు 1 జీబీ డేటా కూడా వస్తుంది.ఇదంగా 4జీ వినియోగదారులకు మాత్రమే. 4 జీ కాని వారికి మాత్రం 28 రోజుల వరకూ చెల్లుబాటు.

## బిజినెస్

### ట్రాక్టర్ల విడిభాగాలపై జీఎస్టీ తగ్గింపు

**అక్టోబర్ 1 నుంచి ఈ- వే బిల్లు**

**న్యూఢిల్లీ :** కొన్ని ట్రాక్టర్ల విడిభాగాలపై పన్ను రేట్లను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్టు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పేర్కొన్నారు. 20 అంగుళాల కంప్యూటర్ మానిటర్లపై ఉన్న 28 శాతం జీఎస్టీ పన్నురేట్లను 18 శాతంనికి తగ్గించినట్టు చెప్పారు. ఈ-వే బిల్లు వంటి పలు అంశాపై భేటీ అయిన జీఎస్టీ కౌన్సిల్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది రూ.50వేల కంటే ఎక్కువ విలువున్న ప్యాకేజీలకు ఈ-వే బిల్లు కచ్చితంగా అవసరమని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ స్పష్టంచేశారు వీటిని ఎలక్ట్రానిక్‌టా జనరేట్ చేయాలని చెప్పాలని చెప్పారు. అయితే మినహాయించిన గూడ్స్‌కు ఈ-వే బిల్లు అవసరం లేదని తెలిపారు. ఇన్‌పుట్ క్రెటిట్ ప్రయోజనాలను కన్స్యూమర్లకు బదలాయిచాలని ఆదేశించారు దేశవ్యాప్తంగా ఈ-వే బిల్లు అమల్లోకి తీసుకురావడానికి అక్టోబర్ 1ను తాత్కాలిక తేదీగా జీఎస్టీ కౌన్సిల్ అంగీకరించింది కానీ దీని కోసం ఎలాంటి చెక్‌పోస్టులు అవసరం లేదని కేవలం టెక్నాటజీతోనే వీటిని అమలు చేయనున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు 71 లక్షలకు పైగా పన్ను చెల్లింపుదారులు జీఓస్టీలోకి మరలారని, కొత్తగా 15.67 లక్షల దరఖాస్తులు అందినట్టు తెలిపారు కానీ వాటికి 12 లక్షలకు మాత్రమే ఆమోదం తెలిపినట్టు చెప్పారు.వర్క్ కాంట్రాక్ట్‌లపై కూడా జీఎస్టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించినట్టు అరుణ్‌జైట్లీ పేర్కొన్నారు అదేవిధంగా జీతాలపై జీఎస్టీ 5 శాతమేనని బిహార్ ఆర్థికమంత్రి వెల్లడించారు.

# ఆరువేల ఉద్యోగాలు అంతేనా..?

- నిరుద్యోగుల ఎదురుచూపులు
- ఏపీపీఎస్సీకి చేరని ఆర్థిక అనుమతులు, సామాజిక వివరాలు

**రా.వా.ప్రతినిధి- అమరావతి :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉద్యోగ ప్రకటనల కోసం ఎదురుచూస్తోంది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జూలై, ఆగస్టులో ఉద్యోగ ప్రకటనలు జారీ చేస్తామని చెప్పినామాట చెల్లుబాటు కానట్లు కనిపిస్తోంది. ఈ ఏడాది జూలై, ఆగస్టు నుంచి ప్రారంభించి వచ్చే ఏడాది జనవరికల్లా 42 రకాల ఉద్యోగ ఖాళీల ప్రకటనలను జారీ చేసి ఆరువేల ఉద్యోగాలను భర్తీ చేసే అవకాశం ఉందని గత ఏడాది ఏపీపీఎస్సీ ప్రకటించింది ఆ ప్రకటన ప్రకారం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్సీస్‌లో అసిస్టెంట్ లైబ్రేరియన్ గ్రేడ్-2 అసిస్టెంట్ ఆర్కిటెక్చర్ డ్రాఫ్టమెన్ లెజిస్లేచర్ ఆఫీసర్స్ ఉద్యోగాల ప్రకటన వెలువడాల్సి ఉంది. అయితే ఈ ప్రకటనలు ఇప్పట్లో విడుదలయ్యే పరిస్థితి కనిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం ఆర్థిక శాఖ అనుమతులు ఇవ్వకపోవటమేనని తెలిసింది దీనికి తోడు శాఖలవారీగా ఉద్యోగ ఖాళీలు, వాటిలో సామాజిక వర్గాల వారీగా కేటాయింపుల వివరాలు అందితేనే ప్రకటనలు జారీ చేయాల్సి ఉంటుంది అనుమతి, కేటాయింపుల వివరాలు అందకపోవటంతో ఏపీపీఎస్సీ ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీపీఎస్సీ వద్ద పైన పేర్కొన్న శాఖలకు చెందిన దాదాపు 1600 ఖాళీల వివరాలు ఉన్నప్పటికీ పై అనుమతులతో పాటు మంత్రి మండలి అనుమతి కూడా అవసరం ఇప్పటికైనా ఏపీపీస్సీకి ఖాళీ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ఆదేశించాలని నిరుద్యోగ యువత కోరుతున్నారు.

## 'కృష్ణా' అంత్య పుష్కరాల మాటేమిటి?

- ఆగస్టు 12కి పుష్కరాలు ప్రారంభమై ఏడాది
- ప్రభుత్వ స్పందన శూన్యం

**రా.వా ప్రతినిధి- అమరావతి :** పుష్కర స్నానం పుణ్యస్నానం... పన్నెండు సంవత్సరాలు పాటు ఎదురుచూసి 12 రోజులపాటు స్నానమాచరించే పవిత్ర ఘట్టం. ఇదే క్రమంలో 12 రోజులు అనంతరం ముగిసే పుష్కరాలను ఏడాది చివరలో అంత్య పుష్కరాలు నిర్వహించి ముగిస్తారు. గోదావరి పుష్కరాలు అనంతరం కృష్ణా పుష్కరాలు వెంట వెంటనే నిర్వహించిన ప్రభుత్వం అంత్య పుష్కరాల విషయంలో మినమేషాలు లెక్కిస్తుంది. గోదావరి పుష్కరాలు పూర్తి కాగానే అత్యంత ఘనంగా గోదావరి అంత్య పుష్కరాలు నిర్వహించారు. అయితే కృష్ణా పుష్కరాల విషయంలో నిర్లక్ష్యం కనబరుస్తున్నారు. 2016 అగస్టు 12 నుంచి 23 వరకు కృష్ణా పుష్కరాలు జరిగాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పుష్కరాలను నిర్వహించింది. కోట్ల రూపాయలకు ఖర్చు చేసింది. కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన పుష్కరఘాట్లలో భక్తులు స్నానమాచరించి పితృదేవతలకి, పెద్దలకు పిండ ప్రదానంగావించారు. అన్ని శాఖలని సమస్వయపరుస్తూ ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షించారు. ఇబ్రహీంపట్నం వద్ద పవిత్ర సంగమంలో ప్రభుత్వం నిర్వహించిన నిత్యహారతి కృష్ణా పుష్కారాలకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభుత్వం నేటికీ నిత్యహారతిని పవిత్ర సంగమం వద్ద కొనసాగిస్తుంది. పుష్కరాలను అత్యంత ప్రతాష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వం అంత్య పుష్కరాల విషయంలో నిర్లక్ష్యం కనబరుస్తుంది. ఏడాది పొడవున నదిలో ఉండే పుష్కరుడు మరో నదిలోకి ప్రవేశించే సమయంలో విశేష పూజల నడమ అంత్య పుష్కరాలు నిర్వహిస్తారు. వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య ఏడాది పూర్తి అయ్యే చివరి 12 రోజులు అంత్య పుష్రరాలు చేపట్టాల్సి ఉంటుంది. కాగా కృష్ణా పుష్కరాలు నిర్వహించి ఈనె 12 కి ఏడాది కావస్తోంది. ఇప్పటికే అంత్య పుష్కరాలు ప్రారంభం కావాల్సి ఉంది.గోదావరి నది పుష్కరాలలో నిర్వహించిన మాదిరిగానే కృష్ణానదికి ఈ అంత్య పుష్కరాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## చవితి ఏర్పాట్లకు

# అనుమతి తప్పనిసరి



పోలీస్ కమిషనర్ గౌతంసవాంగ్

**రా.వా ప్రతినిధి విజయవాడ :** నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వినాయకచవితి పందిళ్ల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీపీడి. గౌతం సవాంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి కోసం పోలీసు కమిషనరేట్‌లో ఉన్న యూనిఫైడ్ పోలీసు సర్వీస్ సెంటర్(యూపీఎస్‌సీ)లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. వినాయకచవితి పండుగ రోజు నుంచి జరిగే నియజ్జన వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా మందుజాగ్రత్తగా పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం కృష్ణానదిలోని సీతమ్మవారి పాదాల వద్ద వినాయక చవితి విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

- వినాయక విగ్రహ ప్రతిష్ట పందిళ్లను ఏర్పాటు చేసుకోవడానికి, ఊరేగింపునకు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలి. మున్సిపాలిటీ, ఫైర్ పంచాయతీరాజ్ శాఖల సమసన్వయంతో పోలీసు శాఖ వినాయక చవితి పందిళ్ల ఏర్పాటుకు అనుమతి ఇస్తుంది. నిర్వాహకులకు అనుమానం ఉంటే ప్రతి స్టేషన్ పరిధిలో నియమించిన పోలీసు సమన్వయకర్తను లేదా 100 నంబరులో సంప్రదించాలి.
- పందిళ్లు రోడ్డుపై ఉండకూడదు. బ్యానర్లు, ఫ్లెక్సీలు రోడ్లపై ఏర్పాటు చేయకూడదు.
- మండపాల వద్ద శబ్ద కాలుష్యం నియంత్రించాలి. రెసిడెన్షియల్ ఏరియాలో పగటి పూట 55, రాత్రిళ్లు 45 డెసిబుల్స్‌కు మించకుండా ఉండే విధంగా స్పీకర్లు వినియోగించాలి. లౌడ్ స్పీకర్లు ఉపయోగించకూడదు.
- బాక్స్ స్పీకర్లను ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి.
- విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, ఊరేంగిపు నిర్వహించే మార్గం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహనం తదితర వివరాలను విధిగా పోలీసులకు తెలియజేయాలి.
- భద్రత కోసం రాత్రి వేళల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ కాపలా ఉండాలి.
- మండపాల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా ఉండేందుకు నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకుని తగిన ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.
- మండపాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి.
- ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నివాదాలు చేయకూడదు.
- విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో మందు గుండు సామగ్రిని పేల్చకూడదు.
- ఊరేగింపు సమయంలో పోలీసువారి అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్దం వచ్చే వాయిద్యాలు ఉపయోగించకూడదు.
- విగ్రహాలు ఊరేగింపు సమయంలో భారీ వాహనాలు పెట్టరావు. లారీలపైన, ట్రైలర్స్ పైనా అర్కెస్ట్రా ఏర్పాటు చేయకూడదు.
- ఊరేంగింపు సమయంలో కర్రలు, ఇతర ఆయుధాలు ధరించరాదు.

# స్వతంత్ర్య భారత్‌కి జై...



దేశస్వాతంత్ర్యాన్ని సాధించడంలో అనేకమంది దేశభక్తులు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి త్యాగాలను చేశారు. నాయకులు జాతిని ఏకం చేశారు. స్వాతంత్ర్యయమే లక్ష్యంతో పత్రికలన్నీ ప్రజల్లో దేశభక్తిని నింపాయి. అనేక ఏళ్ల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వాన్నుంచి విడుదలయింది. ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సావాన్ని జాతీయ శెలవు దినంగా ప్రకటించి అమలు చేస్తోంది. బ్రిటీష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ 18వ శతాబ్ది చివరకు దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలనకు, కొన్ని రాజ్యాలను తమ ప్రభావం క్రిందకు తీసుకువచ్చారు. 19వ శతాబ్ది తొలినాటికి వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయింది. 1858 వరకూ భారత దేశ సార్వభౌమునిగా మొఘల్ పరిపాలకులే ఉన్నా 19వ శతాబ్ది తొలినాళ్ళ నుంచే ఆయన గౌరవాన్ని తగ్గిస్తూ వచ్చారు. చివరకు 1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం జరిగి భారత సిపాయిలు, రాజులు అందులో ఓడిపోయాక దేశం బ్రిటీష్ పాలన కిందకి వచ్చింది. 1858లో బ్రిటీష్ రాణి భారత సామ్రాజ్యధినేత్రిగా కొనసాగారు. బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారు. ప్రపంచ రాజకీయాల నేపథ్యంలో, భారతీయ స్వాతంత్ర్య పోరాటాల ఫలాలను దేశానికి స్వాతంత్ర్యంగా ఇచ్చింది.
బ్రిటీష్ ఇండియా ఆఖరు గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ 1948లో నిర్ణీతమైన స్వాతంత్ర్య దినాన్ని ముందుకు జరుపుతూ 1947 ఆగస్టు 15న జరగాలని నిరయించారు. రెండవ ప్రపంచయుద్ధం జపాన్ లొంగుబాటుతోముగిసిపోయిన రోజు ఆగస్టు 15 కావడంతో భారత స్వాతంత్ర్యానికి దానిని ఎంచుకున్నారు బాటన్.

ఈ ఏడాది స్వతంత్ర్య దినోత్సవాన్ని సంకల్ప్ పర్వ్‌గా నిర్వహించాలని ప్రధాని మోడీ మన్‌కీ బాత్ రేడియో కార్యక్రమంలో పిలుపు నిచ్చారు. సామాజిక సమస్యలపై ప్రతి ఒక్కరూ యుద్ధం ప్రకటించాలని ఆయన దేశప్రజలను కోరారు. అపరిశుభ్రం, పేదరికం, అవినీతి, ఉగ్రవాదాలను దేశం నుంచి తరిమేందుకు క్విట్ ఇండియా ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. 2017 నుంచి 2022 వరకు 75వ స్వాతంత్ర్య వేడుకలను జరపాలని దేశాన్ని ప్రగతి పథంలో నిలబెట్టడానికి ప్రతిఒక్కరూ తమ వంతు కృషిచేసి నూతన భారతదేశ నిర్మాణంలో పాలుపొందాలని, కుల,మతతత్వాలపై తిరుగుబాటు జెండా ఎగురవేయాలని మోడీ ఉద్బోధించారు. ఆగస్టు 15న ఉదయం ప్రధాని మహాత్మాగాంధీ సమాధి రాజ్‌ఘాట్ వద్దకు చేరుకొని అంజలి ఘటిస్తారు. అపై ఇండియాగేట్ వద్ద యుద్ధవీరలకు అంజలి ఘటించి ఆపై ఎర్రకోటకు చేరుకొని జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి ఆహూతులు తెల్లవారుజామునే అక్కడకు చేరుకుంటారు. ఎర్రకోట ప్రాంగణాన్ని నెలరోజుల నుంచి భద్రతాదళాలు తమ ఆధీనంలోకి తీసుకుని అంగుళం అంగుళం జాగ్రత్తగా పరిశీలించారు. ఎటువంటి అనూహ్య ఘటనలు జరగకుండా సైనిక హెలికాప్టర్లు నుంచి నిఘా ఏర్పాట్లు రూపొందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద వైభవోపేతంగా జరుగుతాయి. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం నాడు రాత్రి సమయంలో నెహ్రూ మాట్లాడిన మాటలివి:'అనేక సంవత్సరాల క్రితమే మన భవితవ్యం గురించిన గమ్యస్థానాన్ని చేరుకొని తీరాలని మనం నిర్ణయించాం. మన ఈ నిర్ణయాన్ని పూర్తిగా, కూలంకషంగా సాధించే సమయం యిప్పుడు ఆసన్నమయింది. అర్ధరాత్రి పన్నెండు గంటలు కొట్టగానే, ప్రపంచమంతా నిద్రాదేవి ఒడిలో పారవశ్యం చెందివున్న సమయాన, భారతదేశం, పునరుజ్జీవనంతో, స్వేచ్ఛగా స్వతంత్రదేశంగా ఆవిర్భవించింది'. అవును దేశం కోసం అసువులు బాసిన మహనీయులు కనిన కలలను మనం నిజం చేయాలి. కులం,మతం, ప్రాతీయంతత్వాలను కూకటి వేళ్లతో పెకలిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుంది. అందుకోసం యువత కార్యోన్ముఖులు కావాలి.

స్వతంత్ర్య భారత్‌కి జై..

.............................................................

**భారత స్వాతంత్రోధ్యమంలో విశేష పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ ఒరిజినల్ డాక్యుమెంటరీని ఈనెల 18 రాత్రి 9 గంటలకు హిస్టరీ టీవీ18 లోప్రసారం చేస్తున్నారు. బోస్, లాస్ట్ ట్రెజరర్‌పేరుతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రజలకు తెలియని బోస్ వక్తిత్వం జీవిత ముఖ్యఘట్టాలను ఇందులో చిత్రీకరించామని దర్శకుడు తెలిపారు.**

**- బోస్**












Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.
D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at 6-45/1, Rayapudi, Guntur (DT), A.P. Editor: Pattan Hussain Khan,
Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18